
# నేరం ఒకరికి శిక్ష వేరొకరికి



ఆ రాత్రి... బోనులో పడ్డ కొడుక తలు
చుకుని తిట్టుకుంటూ, బోన పడ్డ
పులిలా తిరుగుతున్నాడు ప్రముఖ ఫెన్స్
లాయరు 'సత్యహరిశ్చంద్రరావు! ఆయ పేరు
లో తప్ప పుటం వేసి వెతికినా ( యనలో
సత్యం ఎక్కడా గోచరించదంటారు జ ! వృత్తి
రీత్యా సరేసరి! 'లాయర్' అన్న పదా నిర్వ
చనం 'లయ్యర్' అని అర్థం అని, ఆయన
లాంటి వారివల్లే 'లయ్యర్' నించి యర్'
పుట్టివుంటుందని జనం ఉవాచ! అం ( పట్టి
న కేసు గెలవడానికి ఎన్ని అబద్ధాలైన నిజం
చేసేయగల దిట్ట అంటారు! పట్టిన ు గెలి
పించడం కోసం పాపం, పుణ్యంలా ఆలో
చనలని ఆయన దరిదాపులకి ( యడు.
ఆయన 'డిక్షనరీ'లో 'నిజం' అన్న ం అస
లుండదు! ఆయన కోర్టులో వాదిం ప్పుడు
మాటలు తూచితూచి వాడతారు. వా ( ప్రతి
మాటా "వాడి బాణంలా" బోనులో ట్బున్న
వాడికేకాక, అవతలివైపు లాయరు! న్యాయ
పీఠంలో కూర్చున్న జడ్జిగారికి యితం
సూటిగా తగిలేట్టు చేయగలదిట్ట! ఒ మాట
ఎక్కువ వాడితే అబద్ధం దొరికి వచ్చున
న్నట్టు మాటలు వేస్ట్ చేయరు. ఒక్క మాపుతో
బోనులో సాక్షి తనమీద పడిపోయే చేయగ
లడు! ఒక్క మాటతో అవతలి లా మ తడ
బడిపోయేట్టు చెయ్యగల దిట్ట! కం సనించి
చూసి జడ్జిగారి మొహంలో హావభా బు కని
పెడుతూ వాదనలో విజృంభించే వవుంది
ఆయనలో! ఆయనతో కోర్టులో పడతం
అంటే మదించిన పోట్లేలుని ఢీకొ ంలాంటి
దంటారు తోటి లాయర్లు! అబద్ధా నిజం
చేస్తూ - ప్రముఖ లాయరయి, ల ఆర్జిం
చాడాయన. లక్షలతో కొనుక్కోగల సుఖాలు,
దర్జాలు అన్నీ వున్నాయి ఆయనకి

ఆయన అబద్ధాలాడి సంపాదిం లక్షలు
ఖర్చుచెయ్యడానికి ఒక వారసుడున్నా ! తండ్రి
సంపాదించిన లక్షలు ఖర్చుపెట్టడ కే తను
పుట్టినట్టు రోజుకో డ్రస్సుసుకుని కారులో
స్నేహితుల నెక్కించుకుని తిరుగ గా, తోచి
నప్పుడు మాత్రమే కాలేజీకి తూ -
వెళ్లినప్పుడు అమ్మాయిలని ఏ చడమే
పనిగా పెట్టుకుని, వాళ్లని టీజ్ గా, ఏడి
పిస్తూ, వాళ్లేడుపు మొహాలు పెడితే నవ్వుతూ,

సినిమాలు, క్లబ్బులు, పార్టీలు, లతో
కులాసాగా కాలక్షేపం చేస్తుం ఏకైక
పుత్రుడని అల్లారు ముద్దుగా డుకు
కొడుకిలా తయారయ్యాడని ఆ తూ
బాధపడలేదు. కొడుకు చది దించ
క్కరలేదు. కొడుకే కాదు, కొ కుకు,
కొడుకు మనవడు తినికూర్చున ఆస్తి
వుంది! ఆనందించాల్సిన, అ ల్సిన
వయసు ఇది! ఇప్పుడు కా అల్లరి
ఇంకెప్పుడు అనుకుంటూ చేయ ఎది

గిన కొడుకుని, అందంతో, ఆరోగ్యంతో, ఐశ్వర్యం
మిసమిసలాడే కొడుకుని చూసినప్పుడల్లా ఆ
న ఛాతి బుసబుస పొంగుతుంది! కొడు
'మిస్చీఫ్' చూసి ముసిముసి నవ్వులు న
కుంటాడు. కంప్లైంట్ చేసే భార్యని కసు
కుంటాడు. కాస్త కట్టడిలో పెట్టండి అనే భా
మీద కారాలు మిరియాలు నూరుతాడు. ఆ
యిలను అల్లరి పెట్టడ ఏమిటి అం
'అమ్మాయిలని కాక పోతే అమ్మమ్మలని ఏ
పెడతాడా అని గేలిచేస్తాడు. డబ్బు సీ




# డి. కామేశ్వరి

తగలేస్తున్నారు అంటేవాడు తగలెయ్యడానికే నే సంపాదించేది అంటారు. పాడు అలవాట్లు నేర్చుకున్నాడంటే - లైఫ్‌లో అన్ని రుచులు చూడడానికే అవి సపోర్టు చేస్తాడు.

అలాంటి ముద్దుల కొడుకు ఈనాడు కటకటాల వెనకపడి వందుకు ఆయన కడుపు మండిపోతుంది. అల్లారు ముద్దుగా పెంచిన కొడుకు, ఎయిర్ కండిషన్ గదిలో, పట్టు పరుపులమీద పడుకోవలసిన వాడు, ఊచ్చలో, దుమ్ములో, నేలమీద, చీమలమధ్య పడుకున్నాడు అన్నది తలుచుకుంటే ఆయన కడుపులో దేవినట్టవుతూంది. అంత ప్రేమ మధ్య కొడుకు చాతకానితనాన్ని, తెలివి తక్కువతనాన్ని తల్చుకుంటే ఆయన కోపం కట్టలు తెంచుకుంటోంది. 'రేప్' నేరం మీద కొడుకు కటకటాల వెనక్కి

వెళ్ల
అం
అవ
'రే
ఎట
తక
ని.
'ఓవ
తుస
కొడ
రకా

గిన
ఇలా
టిమ

...ి ఆయన సహించలేకపోతున్నాడు!
...ి సహించలేకపోతున్నది కొడుకు ఎవరో
...యిని 'రేప్' చేసినందుకు కాదు! ఎన్ని
...ు చేసిన ఆయనకేం అభ్యంతరం లేదు!
...్ చేసిన వాడు అంత కేర్‌లెస్‌గా, తెలివి
...తనంగా, ఆధారాలు దొరికేట్టు చేశాడ
...త కేర్‌లెస్‌గా బిహేవ్ చేసిన కొడుకి
కాన్ఫిడెన్స్'ని ఆయన క్షమించలేకపో
...ు. స్టుపిడ్, ఫూల్, ఇడియట్ .....
తెలివి తక్కువ తనాన్ని ఆయన ఎన్ని
...ా తిట్టుకున్నా ఆయనకు తృప్తితీరలేదు.
తటి ప్రముఖ లాయరుకి, కాకలు తీరి
...యునకి ఈ కేసు ఒక లెక్క కాదు!
రేపు కేసులు వందలు తన వాదప
అమ్మాయే అబ్బాయిని రేప్

...్నట్టుగా మార్చేసి కేసులు గెలిపించిన
...ి ఇదేం ఓ పరీక్షకాదు. వచ్చిన చిక్క
...ల్లి ఓ డిఎస్‌పి కూతురు కావడం! ఆ
... రేప్ జరిగిన వెంటనే ధైర్యంగా,
...ో తండ్రిలా తనూ పోలీసు ఆఫీస
...లని కలలు కంటున్న పిల్లకనక)
... పోలీసుస్టేషనికి వెళ్లి రిపోర్ట్ ఇచ్చి,
... చూపడం! అసలే పోలీసు డిపార్టు
...ము పట్టిన కేసులన్నీ అబద్ధ సాక్ష్యాలు
...ేసులు తల్లకిందులు చేస్తున్నాడన్న
...్న వాళ్లు వెంటనే రంగంలోకి దుమి
...తురి మీద బలప్రయోగం చేసిన
...టకటాల వెనక్కి తోయందే నిద్రపో
...ని బూనాడట. ఆ డి.ఎస్.పి క్లబ్బులో
...యునకి కబురందే సరికి కొడుకు

కటకటాలు లెక్కపెడ్తున్నాడు.

కొడుకు స్నేహ బృందాన్ని పి౯ జరిగి
న కథ విన్నాడు. తన క్లాస్‌మేట్ అయిన
పద్మ అనే పిల్లని అనేకసార్లు, అ క విధా
లుగా ఏడిపిస్తూ, టీజ్ చేస్తూ, అపహాస్యా ్డుతూ,
అసభ్య కూతలుకూసి ఆ పిల్ల సహ నికి ఓ
పరీక్ష పెట్టాడు. భరించి నన్నాళ్లు భరించి,
సహనం పోయిన ఆ పద్మ, ధైర్యస్థ ్లైన ఆ
పిల్ల అందరి ముందు ఓ రోజు మొ ర ఉమ్మే
సి, చెప్పుతో కొట్టి మరోసారి కనక జోలికి
వస్తే పోలీసు కంప్లైంట్ ఇచ్చి కప్పులో
పడేస్తానని మరీ బెదిరించిందట. అవమా
నానికి తట్టుకోలేక 'నీ అబ్బ పోలీసు ఫీసరైతే
నాకేం భయం, నీ అబ్బలాంటి వాళ్ల దరూ నా
అబ్బగుప్పిట్లో పావులు, నిన్ను నే ్చి నల
పందే వదలను అని అందరి ముంద పతిజ్ఞలు
చేశాడట కొడుకు. ఆ అవమానాని ప్రతీకా
రంగా ఓ నాల్గు రోజుల తర్వాత పద్మ లేజీనించి
ఎవరో స్నేహితురాలింటికి వెళ్లి ప్పు దిగి
ఇంటికి నడుస్తుండగా, అతను ి టి వేళ
సందుమొగలో కారాపి కూర్చున్న నలుగురు
స్నేహితులు ఆ అమ్మాయిని బ వంతంగా
కారులోకి ఈడ్చి, ఊరి చివరి గెస్ట్ హౌస్‌లోకి
తీసికెళ్లి కొడుక్కి అప్పచెప్పి హితులు
రుణం తీర్చుకున్నారట. నీ కిప్పుడె ు దిక్కు,
నీ దిక్కునచోట చెప్పుకో అంటూ అమ్మా
యిని నానా రకాలుగా హింసిం రేప్‌చేసి
కసితీర్చుకుని వెళ్లిపోయాడంట కుకు. ఆ
పిల్ల జరిగిందానికి కుమిలిపోయి ప స్తూ అధై
ర్యపడి కూర్చోకుండా, ఆ రాత్రి ్టుమీదకి
వచ్చి ఆదారంట పోతున్న లారీ ఎక్కి
తిన్నగా పోలీసుస్టేషనుకి వెళ్లి రిపో ఇచ్చిం
దట. పోలీసు డిపార్టుమెంటు వెంటనే రంగంలోకి
దుమికింది.

అంతవరకు బాగానే ఉంది! ప చేసిన
వాడు తిన్నగా తన దగ్గరికి వచ్చి 'డాడీ
నేను రేప్ చేశాను. నా పని అయిపోయింది.
ఇంక నీపని, ఏంచేస్తారో నీదే భారం అని
ఒక్క మాట చెప్పాడా! చెబితే కొడుకు ఏ ఢిల్లీ
లోనో, బొంబాయిలోనో ఏ తాజ్ ఇంటర్
కాంటినంటల్ హోటల్లో, ఫ్రెండ్సుతో ఆ సమ
యంలో ఉన్నట్టో, కాశ్మీరో, కన్యాకుమారో విలాస
యాత్రకి వెళ్లాడనో పకడ్బందీ సాక్ష్యం
సృష్టించేవాడు. అది చెయ్యకపోగా రేప్ విజ
యోత్సవాన్ని' పబ్లిక్‌గా క్లబ్బులో హితులతో
జరుపుకుంటుండగా పోలీసులు వచ్చి రిమాం
డ్‌లోకి తీసుకున్నారట.


అంతా విని, రంగంలోకి దుముకబోయే
ముందు, ఆయన నించి తృణ పణమో
తింటూ, పోలీసు డిపార్టుమెంటు రహస్యాలని
అడిగినప్పుడల్లా అందించే విశ్వాస పాత్రుడైన
ఓ ఇన్‌స్పెక్టరుకి ఫోనుచేసి, పోలీసులు ఏ
సాక్ష్యాధారాలతో అరెస్టు చేశారో కూపీలాగి చెప్ప
మన్నాడు. ఓ గంటలో ఆయనకి అందిన
సమాచారం విని చాలా సేపు ఆయన మౌన
ముద్రలో ఉండిపోయాడు!

ఆ అమ్మాయి ఢంకా బజాయించి చెప్పిన
సమాచారం, చూసిన సాక్ష్యాధారాలు చాలా పటి
ష్టంగా ఉన్నాయి. ఆ రోజు పద్మ
స్నేహితురాలింటికి ఏవో ఇంగ్లీషు పాటలు
తన కేసెట్‌లో రికార్డు చేసుకోడానికి వెళ్లి చీక
టిపడే వేళ సందుమొగాల తనని నల్గురు
బలవంతంగా ఎక్కించుకున్నారని వాళ్ల పేర్లు,
గుర్తులు, వినోద్ రేప్ చేశాడని ఆ పెనుగులా
టలో తన గుప్పిట్లో అతని లాకెట్ గొలుసు
వూడివచ్చిందని అది దాచానని, అతని రెండు
తొడలనిండా గోళ్లతో ఇష్టం వచ్చినట్టు గీరిన
గీరలుంటాయి చూసుకోమని, అతని చేతిమీద
పళ్లతో కరిచిన గుర్తు వుంటుందని, కాలేజీలో
అందరి ముందు పగతీర్చుకుంటానని చెప్పిన
మాటలకి సాక్ష్యంగా తన స్నేహితురాళ్ల పేర్లు
అన్నీ చెప్పిందట. అన్నింటికంటే బలమైన
సాక్ష్యం, ప్రమాదకరమైన సాక్ష్యం, ఆమె రికార్డు
చేసుకోడానికి తీసికెళ్లిన 'బ్యాటరీ ఆపరేటెడ్
టూ ఇన్‌వన్' తన షోల్డర్ బ్యాగులో ఉన్నట్టు
చటుక్కున గుర్తువచ్చి? చూసిన సినిమాలు,
చదివిన పుస్తకాల తెలివితో చటుక్కున చేయి
లోపలికి పోనిచ్చి రికార్డర్ ఆన్‌చేసింది. తన
కేకలు, పెనుగులాట, వినోద్ మాటలు అంతా
రికార్డు అయిందని, కొన్ని చోట్ల స్పష్టంగా కాక
పోయినా వినోద్ మాటలు గొంతు
గుర్తుపట్టగలిగేట్టుగా ఉందిట ఆ కేసెట్‌లో.
డాక్టరు ఎగ్జామిన్ చేశాక వెంటనే పోలీసులు
రంగంలోకి అమిత ఉత్సాహంగా దుమికారట!

అంతా విన్నాక; ఇన్నాళ్ల తన అనుభవం.
తన తెలివి, తన డబ్బు ఏదీ కొడుకుని ఈ
కేసులోంచి బయటికి లాగలేదని అర్థం అయింది
ఆయనకి. అక్కడ బోనులో పడ్డ కొడుకుకోసం
ఇక్కడ ఈయన బోనులోపడ్డ పులిలా రాత్రంతా
తిరుగుతూనే ఉన్నాడు. ఆఖరికి రాత్రిమూడు
గంటలవేళ ఆయన బుర్రకి ఓ ఆలోచన
తట్టింది. తట్టాక .... అప్పుడు ఆయన నిశ్చి
తంగానిద్రపోయాడు.

* * *

మర్నాడు కోర్టులో - పోలీసు డిపార్టు
మెంటు చాలా సంతోషంగా, గర్వంగా
ఫీలవసాగింది. ఈసారి ఈ లుచ్చా ఏంచేస్తాడో
ఏ అబద్ధాలాడి కొడుకుని విడిపించగలడో
చూద్దాం అన్నట్టు ఆత్రుతగా చూస్తున్నారు.
అబ్బాయి స్నేహితులు, అమ్మాయి స్నేహితు
లు, వార్త తెలిసి బలబల్లాడుతూ కోర్టు నిండా
మూగారు. పేపరులో వార్తవచ్చి తన కూతురు
బతుకు నాశనం అయినా ఓ స్కాండల్ !



శిక్షపడబోతున్నందుకు కొంతలో కొంత సాంతన పొందుతున్నారు కన్నతండ్రి. అందరికంటే ధైర్యంగా ఉన్నది అమ్మాయి! ఈ కేసులోనైనా ఓ రేపిస్టుకి శిక్షపడితే తన బతుకు నాశనం అయినా పరవాలేదనుకుంటుంది.

కేసు ఆరంభమయింది! పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన దగ్గిరున్న సాక్ష్యాధారాలతో విజృంభించాడు - డాక్టరు సర్టిఫికెటు, పోలీసు కథనం, ఆ అమ్మాయి చెప్పిన ఆధారాలు చెప్పాడు. సాక్షులని ప్రవేశపెట్టాడు. ఆఖర్ని విజయగర్వంతో కేసెట్ కోర్టు వారికి వినిపించాడు. ప్రాసిక్యూటర్ కథనం పూర్తి అయింది. అంతసేపు తపోముద్రలో ఉన్నట్టు సత్యహరిశ్చంద్రరావు మౌనం వహించాడు.

డిఫెన్సు లాయరు సత్యహరిశ్చంద్రరావు సాక్షులని క్రాస్ ఎగ్జామిన్ చెయ్యక్కరలేదన్నాడు. ప్రాసిక్యూషన్ కథనాన్ని కాదనలేదు. లేచినిలబడి గంభీర కంఠంతో "యువరానర్, నేరం జరిగినప్పుడు శిక్ష తప్పదు. ఆ నేరం సాక్ష్యాధారాలతో రుజువైనప్పుడు వాద ప్రతివాదాలకి తావులేదు. ఆ నేరస్తుడు నా కొడుకైనంత మాత్రాన నిజాన్ని అబద్ధం చేసి చట్టం కళ్లు కప్పి శిక్ష తప్పించాలన్న దురుద్దేశం నాకేం లేదు. నా కొడుకని వాదించగలను. సాక్ష్యాలని తలకిందులుచేసి నిజాన్ని అబద్ధం చెయ్యొచ్చు. కాని అదేం నేను చెయ్యబోవడం లేదు. ఓ పిల్ల బతుకు నాశనం చేసిన వాడు నా ...కైనా శిక్ష అనుభవించక తప్పదు. ఇలాంటి ...వ పనిచేసిన వాడిని చట్టం తప్పక శిక్షిం... ఆ శిక్ష ఏ జైలు శిక్షో, ఏ జరిమానో ...తే చాలదని నా ఉద్దేశం. ఏ ఆరు నెలలో ... కూర్చో పెట్టినంత మాత్రాన ఆ అమ్మాయి ...కు బాగుపడుతుందా. అంచేత యువరా..., ముద్దాయికి విధించే శిక్ష ఆ అమ్మాయి ...కు బాగుపరిచేదిగా ఉండాలని నా కోరిక! ... సమాజంలో మాన భంగానికి గురి అయిన ...మ్మాయిని పెళ్లాడే ఉదారులుండరు! ఈ ...ద్దాయి చేసిన తప్పుకి ఆ పిల్ల శిక్షకి ...కాకూడదు! అంచేత ఈ ముద్దాయి ఆమెని ...ాడి తన తప్పుని సరిదిద్దుకునే శిక్ష వేయ...ిందిగా కోరుతున్నాను...." ఆయన చెప్పడం ...గించి కూర్చున్నాడు.

కోర్టులో జనం దిమ్మెరపోయారు! పోలీసులు ... అయ్యారు! ఇదేం కొత్త ఎత్తో అని బుర్రలు ...లుకొట్టుకోడం మొదలుపెట్టారు. హరిశ్చం...రావు ఇంత మంచివాడెప్పుడు అయ్యాడా ... జనం నోరెళ్లబెట్టారు. జడ్జిగారు చాలా ...తోషంగా జడ్జిమెంటు అలాగే ఇచ్చేశారు.

ఆ అమ్మాయి ససేమిరా ఈ జులాయిని ...ాడనంది. ఇదేదో కొత్త ఎత్తు, మోసం అని ...పెట్టింది. డి.ఎస్.పిగారు వారం రోజులు ...చించారు. రేప్ చెయ్యబడిన కూతురికి ...కావడం దాదాపు అసంభవం, ఏ తలమా...వాడో డబ్బుకోసం చేసుకోవచ్చు. తరువాత ... వంకన బాధలుపెట్టొచ్చు. వందేళ్లు తపస్సు ...సినా ఇంత గొప్ప ఇంటి సంబంధం తన ...తురికి దొరకదు. పెళ్లి కాకుండా ఉండ...ం కంటే వినోద్‌కి ఓ ఛాన్సు ఇచ్చి చూద్దాం. ...సం అయితే వెంటనే వచ్చేద్దువుగాని అంటూ ...మ్మించి, బెదిరించి, లాలించి ఒప్పించి, మెద...పించి -సింపుల్‌గా అందరూ వచ్చి గుళ్లో పెళ్లి ...శారు.

పెళ్లి అయ్యాక, ఇదేం నాటకం కాదు, ...సంలేదు. వినోద్ నిజంగానే మారాడు. మంచి ... - పరవాలేదు తను అదృష్టవంతురాలే ...కుంది పద్మ నెలరోజుల తర్వాత.

కాని దురదృష్టం ఆమెని వెన్నంటే ఉన్నా...టూ - బజారుకి వెళ్లి తిరిగొస్తున్న ఆమె...ని లారీ రూపంలో వచ్చి గుద్దింది. ఆమె, ...వరు అక్కడికక్కడే మరణించారు.

* * *

మరో రెండు నెలల తరువాత ప్రముఖ ...ిశ్రామికవేత్త కూతురితో వినోద్ పెళ్లి ఈ...రి చాలా ఆర్భాటంగా జరిగింది. ●

